# సండ్రను భారీ మెజార్టీతో గెలిపించండి

**రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి**

కల్లూరు, నవంబర్ 14 : నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మంచిమనిషి, నిత్యం ప్రజల్లో ఉండే వ్యక్తి బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యను ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని కల్లూరు, బత్తులపల్లి, కప్పలబంధం,



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ బండి పార్థసారథిరెడ్డి

చెన్నూరు గ్రామాల్లో జరిగిన ఆత్మీయ సమ్మేళనాల్లో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ సహాయ, సహకారాలతో నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తి ఎమ్మెల్యే సండ్ర అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలుచేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడుపుతున్న వ్యక్తి కేసీఆర్ అని గుర్తుచేశారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి మరింత పూర్తిస్థాయిలో జరగాలంటే కారు గుర్తుపై ఓటేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన అభివృద్ధి, బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని సూచించారు. మీ ఎమ్మెల్యేకు తోడుగా తాను కూడా తనవంతు సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. తాను ముఖ్యమంత్రి చేసే మంచిపనులు చూసి రాజకీయాల్లోకి వచ్చానని, తన స్వస్థలమైన సత్తుపల్లి అభివృద్ధే తనకు ధ్యేయమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, డీసీసీబీ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, సరాబు వెంకటేశ్వరరావు, దేవరపల్లి భాస్కర్‌రరావు, జమలయ్య, పుసులూరు శ్రీనివాసరావు, శీలం సత్యనారాయణరెడ్డి, నాగిరెడ్డి, మంచాల కృష్ణ, నందిగామ ప్రసాద్, మాధవరెడ్డి, సాంబశివరెడ్డి పాల్గొన్నారు.

# ఒడిపోయే పార్టీలో కాదు.. గెలిచే పార్టీలో ఉండాలి

- బీఆర్ఎస్ గెలుపు ఖాయమైంది...
- మిగతా వారి డిపాజిట్లు గల్లంతు కావాలి
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర
- కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో వంద మంది చేరిక
- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన ఎంపీ



పార్టీలో చేరిన వారితో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

కొత్తగూడెం అర్బన్, నవంబర్ 14 : ఒడిపోయే పార్టీలో కాదు... గెలిచే పార్టీలోనే ఉండాలి.. బీఆర్ఎస్ గెలుపు ఖాయమైంది, మిగతా వారి డిపాజిట్లు గల్లంతు కావాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కలకోటి రాజు నాయకత్వంలో సుమారు వంద మంది యువకులు ఎంపీ వద్దిరాజు సమక్షంలో మంగళవారం రాత్రి కొత్తగూడెంలోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్‌కు సీనియర్ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం అన్నా ప్రత్యేక అభిమానం ఉందని అన్నారు. తనకు వనమా అంటే చాలా గౌరవం అని, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిన కొత్తగూడెంపై అభిమానం ఉందని బహిరంగ సభలో కేసీఆర్ చెప్పిన విషయాన్ని ఎంపీ రవిచంద్ర గుర్తుచేశారు. ఎమ్మెల్యే వనమా నియోజకవర్గాన్ని రూ.3వేల కోట్లు వెచ్చించి తీర్చిదిద్దుతారని, సీఎం కేసీఆర్ రూ.6వేల కోట్లను వెచ్చించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం పార్టీలో చేరిన కలకోటి రాజు, నరేశ్, కన్నా, వెంకట్, నవీన్, శివ, నిరంజన్, కార్తీక్, వంశీలతో పాటు మరికొందరికి ఆయన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సమన్వయకర్తలు సర్దార్ పుట్టం పురుషోత్తం, బత్తినీడి ఆది విష్ణుమూర్తి, మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్, నాయకులు బీమా శ్రీధర్, లగడపాటి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## కందాళ కోసం మేము సైతం

**కృతజ్ఞతాభావం చాటుకున్న దివ్యాంగులు**



ఖమ్మం రూరల్, నవంబర్ 14: మండలంలో మంగళవారం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో కనిపించాయి. గొల్లగూడెం బీఆర్ఎస్ నాయకుడు అమరబోయిన లింగయ్య– సర్పంచ్ లావణ్య ఆధ్వర్యంలో దివ్యాంగులు తమ సొంత వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గొల్లగూడెంలో ఎమ్మెల్యే కందాళ భారీ రోడ్‌షో నిర్వహించారు. ఈ రోడ్‌షోకు ఆయా గ్రామాల నుంచి స్వచ్ఛందంగా తరలివచ్చిన దివ్యాంగులు కందాళకు మద్దతు తెలిపారు. గ్రామంలో కందాళ ప్రచారం నిర్వహించినంతసేపు వారు ప్రచార రథం వెంబడి ఫాలో కావడం చూసిన గ్రామ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే దివ్యాంగులకు సరైన న్యాయం, భరోసా లభించిందన్నారు. రూ4వేల ఫించన్‌పెంపుతో పాటు రాయితీపై వాహనాలు అందించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే కందాల స్వయంగా చొరవ తీసుకోవడంతో నియోజకవర్గంలో వందలాది మంది దివ్యాంగులకు ఎంతో ప్రయోజనకం కలిగిందని రోడ్‌షోలో పాల్గొన్నామన్నారు.

## ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**'పోలీస్ ఫ్లాగ్ మార్చ్'లో భద్రాద్రి జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గంగన్న**

కొత్తగూడెం క్రైం, నవంబర్ 14 : ప్రజలు తమ ఓటు హక్కుని నిర్భయంగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ గంగన్న అన్నారు. మంగళవారం సాయంత్రం లక్ష్మీదేవిపల్లిలోని మార్కెట్ యార్డ్ నుంచి కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్ వరకు సివిల్ పోలీస్, స్పెషల్ పార్టీ, సీఆర్‌పీఎఫ్ బలగాల సంయుక్త ఆధ్వర్యంలో పోలీసు వాహనాలతో భారీగా 'ఫ్లాగ్ మార్చ్' ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిథిగా పాల్గొన్న ఎస్పీ వినీత్ మాట్లాడుతూ.. పోలింగ్‌నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కుని వినియోగించుకునేందుకు జిల్లా వ్యాప్తంగా కేంద్రాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజల్లో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం, నగదు వంటి ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమాల ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ డిప్యూటీ కమాండెంట్ రజిత, అసిస్టెంట్ కమాండెంట్ సందీప్ రెడ్డి, కొత్తగూడెం డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహమాన్, వన్, టూ, త్రీ టౌన్‌ల ఇన్‌స్పెక్టర్‌లు ఎం. కరుణాకర్, ఓ. మురళి, టి.రమేశ్, జూలూరుపాడు, చుంచుపల్లి సీఐలు శ్రీనివాసరావు, పెద్దన్న కుమార్, ఎస్బీ ఇన్‌స్పెక్టర్ ఎం. నాగరాజు, ఆర్ఐలు బి.రవి, ఓ.సుధాకర్, నాగేశ్వరరావు, నర్సింహారావు, కొత్తగూడెం సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్సైలు, పీఆర్‌వో శ్రీనివాస్, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది, సివిల్, స్పెషల్ పార్టీ సిబ్బంది ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్నారు.




ఫ్లాగ్ మార్చ్ ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ వినీత్ జి, సీఆర్‌పీఎఫ్ అధికారి రజిత

## 19న భద్రాచలంలో మంత్రి కేటీఆర్ రోడ్ షో



భద్రాచలం, నవంబర్ 14 : ఈ నెల 19న భద్రాచలం పట్టణంలో ఐటీ, పురపాలక శాఖా మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్ షో ఉంటుందని, ప్రజలు రోడ్ షోకు భారీగా వచ్చి జయప్రదం చేయాలని భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఎమ్మెల్సీ, భద్రాచలం నియోజకవర్గ ఎన్నికల ఇన్‌ఛార్జ్ తాతా మధుసూదన్ పిలుపునిచ్చారు.

## పాల్వంచలో రూ.20 లక్షల గంజాయి పట్టివేత



పట్టుకున్న గంజాయి, కారుతో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

పాల్వంచ, నవంబర్ 14 : అక్రమంగా స్కోడా కారులో రవాణా చేస్తున్న గంజాయిని ఖమ్మం ఎక్సైజ్ ఎన్‌పోర్స్‌మెంట్ స్పైడర్ అధికారులు మంగళవారం పాల్వంచ వద్ద దాడి చేసి పట్టుకుని ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల సమీపంలోని రాజస్తాన్ దాబాకు చెందిన అహ్మద్ రాజా, మహారాష్ట్రకు చెందిన నగేశ్ రాజస్తాన్‌కు చెందిన రాజును అదుపులోకి తీసుకున్నారు. గంజాయితో పాటు స్కోడా కారును స్వాదీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఏఈఎస్ తిరుపతి, సీఐ సర్వేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ కరీం బాలు, కానిస్టేబుల్ సుధీర్, హరీశ్, వెంకట్, హనుమంతరావు, విజయ్ పాల్గొన్నారు. పట్టుబడిన గంజాయి విలువ రూ.20 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్థన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేశ్ ఆదేశాల మేరకు దాడులు జరిగాయి.

## ప్రచారంలో దూసుకుపోతున్న తోడల్లుళ్లు

**నాయకులగూడెంలో వనమా, ఎడవల్లి ఎన్నికల ప్రచారం**



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే వనమా, తోడల్లుడు ఎడవల్లి కృష్ణ

కొత్తగూడెం టౌన్, నవంబర్ 14: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు కోసం తోడల్లుడు ఎడవల్లి కృష్ణ చేయి కలిపిన సంగతి తెలిసిందే. వీరిద్దరూ కలిసి మంగళవారం సాయంత్రం సుజాతనగర్ మండలం నాయకులగూడెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కళాకారులు డప్పు వాయిస్తుండగా ఇద్దరూ నృత్యం చేస్తూ సందడి చేశారు. బీఆర్ఎస్ శ్రేణులను ఉత్సాహపరిచారు.

## బీఆర్ఎస్ నేత 'కిలారు' ఇంట్లో తనిఖీలు

పాల్వంచ, నవంబర్ 14: పాల్వంచ పట్టణంలోని బీఆర్ఎస్ నాయకుడు, రైతుబంధు మండల కన్వీనర్ కిలారు నాగేశ్వరరావు ఇంట్లో మంగళవారం రాత్రి ఎలక్షన్ కమిషన్ స్పెషల్ ఆఫీసర్ భాస్కరరావు ఆధ్వర్యంలో సిబ్బంది విస్తృత తనిఖీలు నిర్వహించారు. నగదు దొరక్కపోవడంతో వెనుదిరిగి వెళ్లిపోయారు.

## నెట్‌బాల్ జాతీయ జట్టుకు ఆర్జేసీ విద్యార్థి ఎంపిక



విద్యార్థిని అభినందిస్తున్న ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం సిటీ, నవంబర్ 14: ఖమ్మం ఆర్జేసీ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న జీ వసంత నెట్‌బాల్ జాతీయ జట్టుకు ఎంపికైంది. ఇటీవల గజ్వేల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి డిసెంబర్‌లో హర్యానాలో జరుగనున్న జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఆమెను ఆర్జేసీ విద్యాసంస్థల అధినేత గుండాల కృష్ణ మంగళవారం అభినందించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ లక్ష్మీపతి, ఇన్‌చార్జ్ ఉపేందర్ పాల్గొన్నారు.